క్లుప్తంగా

అక్రమ కేసులు తగదు

జనగామ: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ఎటువంటి దుర్భాషలు ఆడకున్నా తనపై పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించడం శోచనీయమని జనగామ బీఆర్‌ఎస్‌ నాయకుడు తిప్పారపు విజయ్‌ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ, రాజయ్య రాజకీయం గురించి తాను మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ పల్లా అనుచరుడు రాకేష్‌రెడ్డితో తనపై పోలీస్‌ స్టేషన్లో ఫిర్యాదు చేయించారన్నారు. ఈ మేరకు పోలీసులు తనను పిలిచి విచారించగా, వీడియో ఫుటేజ్‌లో మాట్లాడిన విషయాన్ని చూపించినట్లు తెలిపారు. సొంత పార్టీ కార్యకర్త అయినా తనపై అకారణంగా ఫిర్యాదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్థిక సాయం

బచ్చన్నపేట: మండలంలోని నారాయణపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిచ్చాల శ్రావణి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్‌ పార్టీ సాంస్కృతిక సేవ రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఆర్థిక సాయంతోపాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయాన్ని అందిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కాళ్ల శ్రీనివాస్‌, మల్లేష్‌, సుధాకర్‌, సురేష్‌, రాములు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండలంలోని కామారెడ్డిగూడెం కాంగ్రెస్‌ పార్టీ నాయకుడు చింత వెంకన్నకు పితృవియోగం పొందగా ఆ కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నారెడ్డి నర్సిరెడ్డి, సోమయ్య, మురళి, పుల్లయ్య, ఉమేష్‌, నిఖిల్‌, అశోక్‌, ఉపేందర్‌, రామ్‌, నరేష, ప్రదీప్‌ సురేష్‌, వంశీ, లక్ష్మణ్‌, ఉమేష్‌ పాల్గొన్నారు.

వజ్రోత్సవాల్లో ప్రజాప్రతినిధులు

జనగామ రూరల్‌: హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో ఎంపీపీ మేకల కళింగ రాజు, పీఏసీఎస్‌ చైర్మన్‌ నిమ్మతి మహేందర్‌రెడ్డి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నిక

జఫర్‌గఢ్‌: మండలంలోని హిమ్మత్‌నగర్‌ ప్రజా ప్రగతి యూత్‌ గ్రామ నూతన అధ్యక్షుడిగా నీరటి సాంబరాజు ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నికయ్యారు. సంఘం ఉపాధ్యక్షుడిగా ఎడాకుల రాజు, ప్రధాన కార్యదర్శి చిడిమల్ల సుమన్‌, కార్యదర్శిగా పిట్టల రవి, కోశాధికారిగా ఇంతల రాజు, ప్రచార కార్యదర్శిగా ఎండీ అన్వర్‌పాషా, క్రీడారంగం పొన్నాల సంతోష్‌, కార్యవర్గ సభ్యులుగా చెంచు ప్రశాంత్‌, నీరటి సాంబరాజు, నీరటి శ్రవణ్‌రాజు, యార రాజు, గోనె రాజు, అనుముల సంపత్‌ ఎన్నికయ్యారు.

బబ్బూరి సేవలు అభినందనీయం

దేవరుప్పుల : గ్రామీణ ప్రాంతాల్లో బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌ సేవలు అభినందనీయమనీ ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. శుక్రవారం రాత్రి సీతారాంపురంలో తలపెట్టిన నాంచారమ్మ ఆలయ నిర్మాణపనులకు బబ్బూరి శ్రీకాంత్‌ గౌడ్‌ పక్షాన కారుతుల శ్రీనివాస్‌ రూ.50 వేల విరాళం అందించారు. సర్పంచ్‌ రెడ్డిరాజుల రమేష్‌, బీఆర్‌ఎస్‌ గ్రామ అధ్యక్షుడు బస్వ వెంకన్న, ఉపసర్పంచ్‌ పాషా, గీత, స్వప్న, పద్మ, నాగ, రజిత, రేణుక పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దేవరుప్పుల: సెప్టెంబర్‌ 4న వల్మిడి సీతారాముల స్వామి దేవస్థాన పునఃప్రతిష్ఠాపన ఉత్సవాలను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్‌ మండల సమన్వయకర్త పల్ల సుందర్‌రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సింగరాజుపల్లిలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మడికొండ ఎల్లయ్య, వంగ పద్మ వెంకటేశ్వర్లు, మల్లేశం, గడ్డం రాజు, సుజాత పాల్గొన్నారు.

ఓటింగ్‌పై అవగాహన

బచ్చన్నపేట: మండల కేంద్రంలో శుక్రవారం ప్రజలకు ఎలక్ట్రానిక్‌ ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. భారత ఎన్నికల సంఘం వాహనంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్‌ యంత్రంపై ఓటు ఎలా వేయాలి, యంత్రాలు ఏ విధంగా పని చేస్తాయో.. ప్రజలకు వివరించారు. స్థానిక తహసీల్దార్‌ సూచనల మేరకు గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సిబ్బంది తెలిపారు. కిషన్‌, సిద్ధార్థ, రాజు, యాదలక్ష్మి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

జఫర్‌గఢ్‌: మండల కేంద్రం శివారులో వర్ధన్నపేట ఏసీపీ సురేష్‌కుమార్‌, సీఐ శ్రీనివాస్‌ నేతృత్వంలో పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. నల్లబండ సమీప పెట్రోల్‌ పంపు వద్ద తనిఖీలో రూ.2,91,500 పట్టుబడినట్లు స్థానిక ఎస్సై మహేందర్‌ తెలిపారు. ఈ డబ్బులకు సరైన పత్రాలు చూపకపోవడంతో సీజ్‌ చేసినట్లు చెప్పారు. వర్ధన్నపేట, రాయపర్తి ఎస్సైలు ప్రవీణ్‌కుమార్‌, విజయ్‌కుమార్‌తో పాటు పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద..

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్‌ ఏసీపీ శ్రీనివాస్‌ రావు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధి కోమళ్ల టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. పోలీసులు ప్రతీ వాహనాన్ని నిలిపి డిక్కీ ఓపెన్‌ చేసి పరిశీలించారు. సీఐలు ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆలె రాఘవేందర్‌, ఎస్సైలు వినయ్‌కుమార్‌, ప్రవీణ్‌ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి


జఫర్‌గఢ్‌: తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

జఫర్‌గఢ్‌: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్‌ చేస్తూ సెప్టెంబర్‌ 1 పెన్షన్‌ విద్రోహ దినం సందర్భంగా భోజన విరామం సమయంలో పీఆర్‌టీయూ టీఎస్‌ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌ అంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్‌ ఎంతో నష్టాన్ని కల్గిస్తున్నదన్నారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. పాత పెన్షన్‌ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. వీటితో విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు సీతారామయ్య, సురేష్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, సుధాకర్‌, దయసాగర్‌, శ్రవణ్‌కుమార్‌, రామారావు, మాధవరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

జనగామ రూరల్‌: సెప్టెంబర్‌ 1 పెన్షన్‌ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం పట్టణంలో ఏకశీల బీఈడీ, అరబిందో కళాశాల్లో చేపడుతున్న ఉన్నతి శిక్షణ కేంద్రాల వద్ద ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంకు టీఎస్‌ యూటీఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్‌ మాట్లాడుతూ..కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ విధానాన్ని రద్దు చేసి నూతన విధానాన్ని అమలు చేయాలని ఎన్‌పీఈ 2020 విద్యావిధానంను రుద్ద చేయాలన్నారు. పీఆర్సీ కమిటిని ఏర్పాటు చేసి ఐఆర్‌ విడుదల చేయాలని డిమాండ్‌ చేశారు. ఐటీ పరితిమితిని పెంచాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వెంకట్‌, చొక్కయ్య, రమేష్‌, నాగభూషణం, అప్సర్‌, కృష్ణ పాల్గొన్నారు.

పాత పింఛన్‌ విధానం పునరుద్ధరించాలి

దేవరుప్పుల: ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం కలిగించే సీపీఎస్‌ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్‌ విధానం పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. రాష్ట్రశాఖ పిలుపు మేరకు శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 150 మంది ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌ హుస్సేన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అంజయ్య, కిరణ్‌, తిరుపతిరెడ్డి, మధుకర్‌ రెడ్డి, భీమా, నిహారిక, చంద్రకళ, వెంకటేశ్వర్లు, దస్రూనాయక్‌, శ్రవణ్‌ పాల్గొన్నారు

కేసులు వద్దు.. రాజీ పడండి

రఘునాథపల్లి: వివాదాల కంటే.. వివేకంతో కలిసి జీవించడం ఉత్తమమని జనగామ రూరల్‌ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రఘునాథపల్లి సర్కిల్‌ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వివిధ అంశాలకు సంబంధించి ఇప్పటికే నమోదైన కేసుల విషయంలో రాజీ పడేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. గొడవలు పెంచుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, ఇరు వర్గాలు ఒక అవగాహనకు వచ్చి కలిసి ఉండాలనుకుంటే అన్ని సమిసిపోతాయన్నారు. ఇందు కోసం ఉచిత న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జనగాం కోర్టులో నిర్వహిస్తోన్న నేషనల్‌ లోక్‌ అదాలత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రమాదపు కేసులు, కొట్టుకున్న, చీటింగ్‌, వివాహ సంబంధిత, దొంగతనం, భూతగాదాలు, తదితర కేసుల విషయంలో లోక్‌ అదాలత్‌లో రాజీ పడవచ్చని తెలిపారు. ఈ నెల 9 వరకు జరుగనున్న లోక్‌ అదాలత్‌ను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఫిర్యాదుదారుడు, నేరస్తులు తమ ఆధా జిరాక్స్‌తో జనగాం కోర్టుకు రావాలని సీఐ సూచించారు. వివరాల కోసం సర్కిల్‌ పరిధి పోలీస్‌స్టేషన్‌లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

చిల్పూరు: శ్రావణ మాసం నేపథ్యంలో ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిల్పూరు ఆలయంలో మల్కాపూర్‌ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి- మాధవి, సింగిళి రాజశేఖర్రెడ్డి- చరణ్య, పోలేపల్లి సంధ్య, మాదిరెడ్డి ప్రతికలు పాల్గొనగా.. లింగంపల్లి గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనాలు చేశారు.


చిల్పూరు ఆలయంలో..

బీజేపీ ఆధ్వర్యంలో 'మేరా మిట్టి.. మేరా దేశ్‌'


జనగామలో మట్టిని సేకరిస్తున్న నాయకులు


పాలకుర్తి టౌన్‌: సోమేశ్వర ఆలయంలో..

చిల్పూరు: మేరా మిట్టి.. మేరా దేశ్‌ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్‌ ఇంటి ఆవరణలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ మండల ఇన్‌చార్జి మాదాసి వెంకటేష్‌ అమృతకలశంలో సేకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆజాదీకా అమృత్‌ మహోత్సవంలో భాగంగా అమర వీరుల స్థూప నిర్మాణానికి ఇంటింటికి మట్టి సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ కన్వీనర్‌ కావటి ముత్యాలు, నాయకులు పాల్గొన్నారు.

కలిసిరండి.. కదంతొక్కుదాం

నర్మెట: కలిసిరండి .. కదంతొక్కుదాం. అమరులను స్మరించుకుందాం .. వారి ఆశయాలకు ప్రాణం పోద్దామని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్‌ రాజు పిలుపునిచ్చారు. ఆజాద్‌కా అమృత్‌ మహోత్సవ్‌లో భాగంగా మట్టి సేకరిస్తున్నాట్లు చెప్పారు. కార్యక్రమంలో కిసాన్‌ మోర్చా మండల అధ్యక్షుడు బండి శ్రీను, మండల శాఖ మాజీ అధ్యక్షుడు పాతూరి కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడకండ్ల: ప్రధాని మోదీ పిలుపు మేరకు మేరా మిట్టి మేరా దేశ్‌ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల బీజేపీ అధ్యక్షుడు ఉపేందర్‌ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని శివాలయం, భక్తాంజనేయ స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాల్లో మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న మాట్లాడారు. కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌నాయక్‌, సాయి దుర్గ, నాగయ్య, సమ్మయ్య, సాయి, రాములు పాల్గొన్నారు.

శివాలయంలో మట్టి సేకరణ

తరిగొప్పుల: మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం మట్టిని సేకరించినట్లు బీజేపీ భువనగిరి పార్లమెంట్‌ కో కన్వీనర్‌ కొంతం శ్రీనివాస్‌ తెలిపారు. మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శి రాంబ్రహ్మం, శ్రీనివాస్‌, తదితరులు పాల్గొన్నారు

జఫర్‌గఢ్‌/స్టేషన్‌ఘన్‌పూర్‌: బీజేపీ మండల అధ్యక్షుడు తాటి సురేష్‌గౌడ్‌ నేతృత్వంలో మండల కేంద్రంలో ఆజాది కా అమృత్‌ మహోత్సవ్‌ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్‌ ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరించారు. వరంగల్‌ పార్లమెంట్‌ కో కన్వీనర్‌ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్‌ ఐలోని అంజిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్‌ లో ఇనుగాల యుగేందర్‌రెడ్డి, ఐలోని అంజిరెడ్డి, కావేటి ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

జనగామ రూరల్‌: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యుడు పజ్జూరి లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో ధర్మశాలలోని శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజ నిర్వహించి ప్రతి ఇంటినుంచి మట్టిని సేకరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి మాట్లాడారు. నాయకులు ఉడుగుల రమేష్‌, కొంత శ్రీనివాస్‌, సొడ రమేష్‌, కీర్తి నర్సయ్య, ఎల్లయ్య, మహంకాళి హరిశ్చంద్ర గుప్త పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్‌: మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం నుంచి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్‌ ఆధ్వర్యంలో శుక్రవారం యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో కమ్మగాని శ్రీకాంత్‌, దుంపలి సంపత్‌ పాల్గొన్నారు.

కేసీఆర్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం


రఘునాథపల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వీఏఏలు


బచ్చన్నపేటలో..


చిల్పూరులో..

రఘునాథపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్‌ వీఓఏలకు గౌరవ వేతనం పెంపును హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్‌ వద్ద సీఎం చిత్ర పటానికి మండలంలోని విలేజ్‌ ఆర్గనైజేషన్‌ అసిస్టెంట్స్‌ మహిళలు క్షీరాభిషేకం చేశారు. రూ.8వేల వేతనంతోపాటు యూనిఫామ్‌, బ్యాంకు లింకేజీ ఇన్సెంటీవ్‌, ఐడీ కార్డు ఇస్తామని ప్రకటించడంపై సీఎం కేసీఆర్‌, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

బచ్చన్నపేట: వీఓఏలకు జీతాలను పెంచడంతో హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సీఎం కేసీఆర్‌ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. సర్పంచ్‌ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఉప సర్పంచ్‌ కొండ హరికృష్ణ, ఐకేపీ సీసీలు సందుల నర్సింహులు, తిరుమల, విజయలక్ష్మి, సత్యనారాయణ, గంగంవాణి, తౌటి బాలకిషన్‌, కర్రె రాజు, సద్ది లలిత, గడ్డం సిద్ధార్థ, వెంకటలక్ష్మి, రాణి, లావణ్య, ఉపేంద్ర, గోవింద, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: వీఓఏలకు వేతనాలను పెంచడంపై మండల కేంద్రంలో శుక్రవారం ఐకేపీ ఏపీఎం ఈద రమేష్‌ కుమార్‌ ఆధ్వర్యంలో సీఏ ఏదునూరి రమాదేవి సమక్షంలో సీఎం, మంత్రులు హరీశ్‌రావు, దయాకర్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కనుకచంద్రం, గట్టు శ్రీనివాస్‌, సుధ, రాధిక, తాళ్లపల్లి ఉమ, అనిత, తిరుమల, అరుణ, వైష్ణవి, రేణుక, శారద పాల్గొన్నారు.

దేవరుప్పుల : గౌరవ వేతనం పెంచడంపై వీఓఏలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జనగామ- సూర్యాపేట రహదారి చౌరస్తాలో సీఎం కెసీఆర్‌, మంత్రులు కేటీఆర్‌, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నల్ల ఉమ,బస్వ మల్లేషమ్‌, వెంకట్‌రెడ్డి, వసంత, సోమనారయణ, ఉమ, సులోచన, ప్రేమలత, అండాలు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం

చిల్పూరు: మండలంలోని నష్కల్‌ గ్రామంలో శుక్రవారం జెడ్పీ చైర్మన్‌ పాగాల సంపత్‌రెడ్డి రూ. 5 లక్షల విలువతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. నాయకులు కర్ణకంటి స్వప్న, వెంకటేష్‌, పాశం శిరీష, సురేష్‌, లింగారెడ్డి, యాదగిరి, చిర్ర రాజు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషిచేస్తా..

చిల్పూరు: వెంకటాద్రిపేట గ్రామాభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషిచేస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన నాయకులు, కులసంఘాల బాధ్యులు శుక్రవారం కడియంను కలిసి ముస్లింల శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు, ముదిరాజ్‌ కమ్యూనిటీ భవనానికి రూ.10లక్షలు మంజూరు ఇవ్వాలంటూ కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ చల్లా రాజమహేందర్‌రెడ్డి, మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి, గాదె జయపాల్‌ రెడ్డి, ఉస్మాన్‌, దస్తగిరి, రియాజ్‌, మునీర్‌, మహబూబ్‌అలీ, యాకూబ్‌, లక్ష్మారెడ్డి, జక్కుల గట్టయ్య, శ్రీశైలం, కొంరయ్య పాల్గొన్నారు.

కడియంను కలిసిన బీఆర్‌ఎస్‌ నాయకులు

లింగాలఘణపురం: మండలంలోని బీఆర్‌ఎస్‌ నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్‌ స్టేషన్‌ఘన్‌పూర్‌ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరిని హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను కలిసిన వారిలో నాగేందర్‌, బోయిని రాజు, నవాబుపేట ఎంపీటీసీ సిద్దు, తీగల శ్రీనివాసు, మహేందర్‌ తదితరులు ఉన్నారు.

తీజ్‌ వేడుకలు

జఫర్‌గఢ్‌: మండలంలోని దుర్గ్యానాయక్‌ గిరిజన మహిళలు, యువతులు భక్తి శ్రద్ధలతో తీజ్‌ వేడుకలను శుక్రవారం సాయంత్రం జరుపుకున్నారు. తొమ్మిది రోజుల అనంతరం యువతులు తమ ఆట పాటల నడుమ నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి నారుతోనిండిన బుట్టలను సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

బాలక్క కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎడ్ల బాలక్క అనారోగ్యంతో గత నెల 30న మృతిచెందగా.. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శుక్రవారం ఆమె చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాలక్క కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. అంతకు ముందు మండలంలోని గోవర్ధనగిరిలో అనారోగ్యంతో మృతిచెందిన దుస్సా మల్లయ్య మృతదేహాన్ని కడియం సందర్శించి, పూల మాలతో నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌, మాజీ వైస్‌ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, సురేందర్‌రెడ్డి, పోగుల సారంగపాణి, బుచ్చయ్య, చెంచు రమేష్‌, పెండ్లి మల్లారెడ్డి, శ్రవణ్‌, హుస్సేన్‌నాయక్‌, బిర్రు మధు, యాదగిరి, వెంకటయ్య పాల్గొన్నారు.

ఛాగల్లులో..

స్టేషన్‌ఘన్‌పూర్‌: మండలంలోని ఛాగల్లు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు ఆకుల నర్సయ్య తల్లి రామనర్సమ్మ, రాఘవాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు గంగుల రంగారెడ్డి ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శుక్రవారం పరామర్శించారు. రాఘవాపూర్‌లో ఓ పత్రికావిలేకరి తండ్రి మృతిచెందగా కడియం పరామర్శించారు. ఆయన వెంట సీహెచ్‌.నరేందర్‌ రెడ్డి, బెలిదె వెంకన్న, పోగుల సారంగపాణి, నాగరబోయిన శ్రీరాములు, పొన్న రజితరాజేష్‌, రజాక్‌ యాదవ్‌, సింగపురం జగన్‌, బత్తిని దశరథం, ఎలకంటి నాగరాజు, నీరటి ప్రభాకర్‌ ఉన్నారు.


బాలక్కకు నివాళులర్పిస్తున్న కడియం శ్రీహరి

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌ నాయకులు

పాలకుర్తి: పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌ పార్టీ నాయకులు సిరిపాటి ఎల్లస్వామి, సిరిపాటి మహేష్‌లు శుక్రవారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పాలకుర్తి ఉప సర్పంచ్‌ తరాల చంద్రబాబు, వార్డు సభ్యుడు హన్మంతరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు వెళ్లారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌ రావు వారికి బీఆర్‌ఎస్‌ పార్టీ కండువా కప్పి ఆహ్వానించి, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు కల్పిస్తామని తెలిపారు.


పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి

మహాధర్నాలో జనగామ ఉపాధ్యాయులు

జనగామ రూరల్‌: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా, ఉపాధ్యాయవ్యతిరేక విధానాలను నిరశిస్తూ శుక్రవారం యూఎస్‌పీసీ పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మహాధర్నాకు జనగామ నుంచి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెళ్లారు. ఈసందర్భంగా యూటీఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు మాట్లాడారు. నాగరాజు, సుధాకర్‌, సుధార్‌రెడ్డి, శ్రీనివాస్‌, వెంకటేష్‌, కనకయ్య, బాబయ్య పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

'పల్లా' వద్దు.. 'పోచంపల్లి' కావాలి

బచ్చన్నపేట : జనగామ నియోజకవర్గానికి పట్టాభద్రుల ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వద్దూ.. అంటూ ఎంపీటీసీల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కావాలంటూ పలువురు నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కార్యాలయానికి తరలివెళ్లారు. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను పోచంపల్లి చేశాడని అన్నారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌ మల్లవరం అరవింద్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకట్‌గౌడ్‌, కవిత, మధుప్రసాద్‌, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ పోచంపల్లిని కలిసిన నాయకులు

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్‌


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌

నర్మెట: పలు సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ పేదల పెన్నిధిగా నిలిచారని ఎంపీపీ తేజావత్‌ గోవర్ధన్‌ అన్నారు. మండలంలోని మల్కపేటకు చెందిన బానోత్‌ శంకర్‌ నాయక్‌ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి శస్త్ర చికిత్స నిమిత్తమై రూ. 1.25 లక్షల సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కును ఎంపీపీ తేజావత్‌ గోవర్ధన్‌కు అందజేశారు. కాగా శుక్రవారం మండల పరిషత్‌ ఆవరణలో ఎంపీపీ గోవర్ధన్‌ చెక్కును శంకర్‌కు అందజేయగా ఆయన ఎమ్మెల్యే, మండలనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఖాజామొహిఉద్దీన్‌, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్‌, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్‌, పార్టీ కోఆర్డినేటర్‌ నీరటి సుధాకర్‌, సర్పంచ్‌ బానోత్‌ రజితా రవి, పీఏసీఎస్‌ డైరెక్టర్‌ గడ్డం పరశురాములు, బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు నరేష్‌, బెడదం సుధాకర్‌, శనిగరం నరేష్‌, గుగలోత్‌ కృష్ణ, కొర్ర రాజ్‌ కుమార్‌, బానోత్‌ సుమన్‌, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ మేనేజర్‌కు సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్‌: ఘన్‌పూర్‌ ఎస్‌బీఐ మేనేజర్‌గా శేఖర్‌బాబు ఇటీవల బాధ్యతలు స్వీకరించగా దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మేనేజర్‌కు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘన్‌పూర్‌ మండలంలో దళితులు అధికంగా ఉన్నారని, దళితులకు శాఖాపరంగా సహాయ, సహకారాలు అందించి దళితుల అభ్యున్నతికి సహకరించాలని కోరారు. రాజయ్య, అంజి, కుమార్‌, చింత భాస్కర్‌ పాల్గొన్నారు.

అవినీతి పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్‌

జఫర్‌గఢ్‌: రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం అవినీతి పాలన సాగిస్తున్నదని తెలుగుదేశం స్టేషన్‌ఘన్‌పూర్‌ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ పుట్ట రజనికాంత్‌ పేర్కొన్నారు. మండల కేంద్రంలో టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పుట్ట రజనికాంత్‌, గట్టు ప్రసాద్‌బాబు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి పనులే తెలంగాణలో నేటికీ కన్పిస్తున్నాయన్నారు. అనంతరం జఫర్‌గఢ్‌ గ్రామానికి చెందిన చావనబోయిన సోమనర్సయ్య టీడీపీ మండల నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మొట్టక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కలకోట రమేష్‌, కోశాధికారి గజ్జి కొమురయ్య, కార్యదర్శులుగా మెర్గు సమ్మయ్య, మొట్టక సారంగం, నర్సింగం, బల్లెపు భిక్షపతి, టీఎస్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా గాడబోయిన భిక్షపతితోపాటు తదితరులు ఎన్నికయ్యారు.